వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 13 మార్చి 2025

పలు సమస్యలపై మంత్రికి అర్జీలు

రాయచోటి, మార్చి 12ప్రభాత వార్త

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి బుధవారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు పలు సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ప్రజల సమస్యలను ఓపికగా విని సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.అన్నమయ్య జిల్లాలోని ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మంత్రి ముందుకు వెళుతూ ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నారు.

పొలతల హుండీ లెక్కింపు

పెండ్లిమర్రి, మార్చి 12, ప్రభాతవార్త:

పొలతల శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రధాన ఆలయం శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం శ్రీ అక్కదేవతల దేవస్థానం, బండెన్న స్వామి మరియు శ్రీ పుట్ట ఆంజనేయ స్వామి దేవస్థానాల ఆలయ హుండీలను రమణమ్మ సూపరింటెండెంట్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కడప వారి పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో లెక్కింపు జరిగింది. శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.980076, శ్రీ అక్కదేవతల దేవస్థానం రూ.21,87,485, శ్రీ బండెన్న స్వామి దేవస్థానం హుండీ ఆదాయం 97218, శ్రీ పుట్ట ఆంజనేయ స్వామి దేవస్థానం రూ.73050 మొత్తం కలిపి రూ.33,37,829 అలాగే బంగారం 50 గ్రాములు, వెండి 4 కేజీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శిరిగిరెడ్డి రాజారెడ్డి, ఆలయ పూజారులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి అభివృద్ధి!.. ప్రతి జీవితానికి ప్రగతి సాధనకు కృషి చేయాలి

రాయచోటి మార్చి 12ప్రభాత వార్త

స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ ప్రణాళికలో భాగంగా.. ప్రతి ఇంటికి అభివృద్ధి.... ప్రతి జీవితానికి ప్రగతి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం విజయవాడ లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి10వ తరగతి పరీక్షల నిర్వహణ, కలెక్టర్ల కాన్ఫరెన్స్, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర, సానుకూల ప్రజా అవగాహన, పి4 మోడల్ సర్వే అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పిలు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీసీకి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పి విద్యాసాగర్ నాయుడు, జేసీ ఆదర్శ రాజేంద్రన్ పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న 20 శాతం అత్యంత నిరుపేదల అభ్యున్నతికి స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 సాకారం దిశగా.. ప్రభుత్వ, దాతల, ప్రజల, భాగస్వామ్యంతో (పి4) ద్వారా ఉన్నతంగా ఉన్న 10శాతం ప్రవాసులు మరియు అధిక సంపన్న వ్యక్తుల సహకారంతో పేదరికం లేని సమాజం స్థాపించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 9 నుంచి 25 వరకు ప్రజల విలువైన అభిప్రాయాలను సేకరించడానికి క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసిందని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించి సర్వేను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఈనెల 17 నుంచి 31 వరకు జిల్లాలో నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. పరీక్ష నిర్వహణలో సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అదేవిధంగా ఈనెల 24 25 తేదీలలో విజయవాడలో ముఖ్యమంత్రి అధ్యక్షతన మూడవసారి నిర్వహించే కలెక్టర్ల కాన్ఫరెన్సు2 సూటిగా స్పష్టమైన నివేదికలు రూపొందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ

ఆదేశాల మేరకు ఈనెల 15న మూడవ శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఒక్కొక్క నెల ఒక్కొక్క అంశంతో ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందని.. ఇందులో భాగంగా ఈనెల ప్లాస్టిక్ వాడకం తగ్గించే పద్ధతులపై ప్రజలలో ఉగాన కల్పించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత, స్థిరమైన పద్ధతుల పాటింపు అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు.. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, రెవిన్యూ, రీసర్వే గ్రామ సభలు తదితరాలలో సానుకూలతపై ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరిస్తోందన్నారు. ఆయా అంశాలలో ప్రగతి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పి ఫోర్ సర్వేకు సంబంధించిన ప్రచార పత్రాలను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ వీసీలో డీఆర్ఓ మధుసూదన్ రావు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువతను పెడదోవ పట్టించు సైబర్ నేరాలపైన, మత్తు పదార్థాల వాడకం,

మహిళల రక్షణ పైన ప్రత్యేక నిఘా

రాజుపాళెం పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి అశోక్‌కుమార్ తనిఖీ చేస్తున్న దృశ్యం

రాజుపాళెం, మార్చి 12, ప్రభాతవార్త.

పోలీసుస్టేషన్‌కు వచ్చిన వారికి తనమన భేదం లేకుండా రాజకీయవత్తిడులకు తలొగ్గకుండా న్యాయం చేస్తామని, స్టేషన్‌కు వచ్చిన పిర్యాదుదారుడికి అన్యాయం జరిగితే తనకు పిర్యాదు చేయాలని జిల్లా యస్‌పి అశోక్‌కుమార్ అన్నారు. బుదవారం రాజుపాళెం పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి అశోక్‌కుమార్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ పోలీసు సిబ్బంది పోలీసు అధికారులు ప్రజలకు రక్షణ కల్పించటంతోపాటు ఎటువంటి వత్తిడులకు గరికాకుండా న్యాయం చేసేవిధంగా ప్రతి పోలీసుకు అండగా ఉంటానని తెలిపారు.ముఖ్యంగా యువత పెడదోవ పట్టకుండా సైబర్‌నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా,మత్తు పదార్థాలకు బానిస కాకుండా,మహిళలకు రక్షణ కల్పించుటకు అవగాహన పెంచుటకు కృషి చేయటంతో పాటు వాటి నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు, సిబ్బంది అధికారుల సమస్యలు ఎమైనా ఉన్నాయాఅని అడిగారు.గ్రామాలలో పోలీసులు సమస్యలను గుర్తించి ప్రారంభదశలోనే పరిష్కరించాలని,పెరిగిపెద్దవిగామారి పంతాలు పట్టింపుకు పోయి గొడవలకు దారితీయకుండా చూడాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రొద్దుటూరు డిఎస్‌పి భావన, రూరల్ సిఐ బాలమద్దిలేటి,ఎస్ఐ వెంకటరమణ,సిఐడి విభాగం సిఐ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు. తొండలదిన్నె పాఠశాల పదవ తరగతి విద్యార్థుల విద్యోలు సమావేశంలో పాల్గొన్న ఎస్‌పి అశోకర్‌కుమార విద్యార్థుల మంచి భవిష్యత్‌కు సూచనలు సలహాలు ఇచ్చారు.చదువు విలువ గురించి వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందని, తల్లితండ్రుల ఆశయం నేరవేర్చుటకు పట్టుదలతో గురువులు నేర్పించు విధ్యతోపాటు వారుచూపించు మంచి మార్గంను అనుసరించాలని తెలిపారు.

వైల్డ్ లైఫ్ ఎకో సెన్సిటివ్ జోన్ కావడం వల్లే...

కడపరేణిగుంట జాతీయ రహదారి పనులు జాప్యం

ఎంపీ రఘునాథ్ రెడ్డికి కేంద్ర మంత్రి సమాధానం

రాజంపేట అర్బన్ మార్చి 12 ప్రభాతవార్త

దట్టమైన శేషాచలం అడవులు

కడప రేణిగుంట 716 జాతీయ రహదారి పనులు ఇంకా ప్రారంభం కాకపోవడానికి ప్రధాన కారణం మరో కీలకమైన అనుమతి రాలేదని కేంద్రం స్పష్టం చేసింది. స్టేజ్1 క్లియరెన్స్ వచ్చిందని స్టేజ్2 క్లియరెన్స్ రావాల్సి ఉందని, అందుకే పనులు ప్రారంభం కాలేదని రాజ్యసభలో వైసిపి ఎంపీ మేడా రఘునాథరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం గా కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. బుధవారం ఎంపీ రఘునాథరెడ్డి ఈ జాతీయ రహదారి టెండర్లు పూర్తయి రెండేళ్లు కావస్తున్నా పనులు ప్రారంభం కాలేదని ప్రశ్నించారు. అందుకు సమాధానం గా జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ లిఖితపూర్వక ప్రకటన విడుదల చేసింది. వన్యప్రాణులు సురక్షితంగా జీవించే అటవీ ప్రాంతం కావడం, జీవ వైవిధ్యం సంరక్షణకు కీలకము కావడం వల్లే వైల్డ్ లైఫ్ ఎకో సెన్సిటివ్ జోన్ అనుమతి ఈ రహదారికి రాలేదని పేర్కొన్నారు. ఈ క్లియరెన్స్ వచ్చినట్లయితే పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ మేరకు గుత్తేదారులు కూడా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కాగా కడప రేణిగుంట జాతీయ రహదారి శేషాచలం అడవుల గుండా వెళుతుంది. దేశంలోనే అతి ముఖ్యమైన వన్యప్రాణులు శేషాచలం అడవుల్లో ఉండడం, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎర్రచందనం వృక్షాలు విస్తారంగా ఉండడం ఫారెస్ట్ క్లియరెన్స్ ఇవ్వడానికి సమస్యగా మారింది. స్టేజ్ టు క్లియరెన్స్ ఇవ్వడానికి సంబంధిత ఉన్నత స్థాయి కమిటీ తర్జన భర్జన పడుతున్నట్లు సమాచారం. ఈ క్లియరెన్స్ క్లిష్టం అయితే ఈ జాతీయ రహదారుల అలైన్మెంట్ కూడా మారే అవకాశం ఉంది. అలైన్మెంట్ మారే పరిస్థితి అని వార్యమైతే వందల కోట్ల రూపాయల అంచనా వ్యయం కూడా పెరిగే అవకాశాలు లేకపోలేదు. ఇటీవలే సంబంధిత శాఖ ఉన్నత స్థాయి అధికారులు పర్యటించినట్లు కూడా తెలుస్తోంది. త్వరలోనే క్లియరెన్స్ కు సంబంధించి ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

రెండు ప్రైవేటు బస్సులు డి

ఒకరు మృతి 40 మందికి పైగా గాయాలు

మదనపల్లి క్రైమ్, మార్చి 12 ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దులోని కర్ణాటక రాయల్పాడు వద్ద రెండు ప్రైవేటు బస్సులు ఢీకొని, ఒకరు మృతి చెందిన విషాదకర సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 40 మందికి పైగా గాయపడ్డారు. సువర్ణముఖి ట్రావెల్స్ బస్సు కండక్టర్ గంగాధర అలియాస్ బాబు (35) మృతి చెందాడు. ప్రమాదముకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఏఆర్ ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్సు బెంగళూరు నుంచి నంద్యాలకు వెళ్తుండగా, సువర్ణముఖి ట్రావెల్స్ బస్సు కడప నుంచి బెంగళూరుకు వెళ్తోంది. ఈ రెండు బస్సులు మదనపల్లి సమీపంలోని రాయల్పాడు వద్ద బుధవారం తెల్లవారుజామున ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సువర్ణముఖి ట్రావెల్స్ కండక్టర్ గంగాధర్ మృతిచెందగా, రెండు బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు 40 మంది వరకు గాయపడ్డారు. వీరిలో ఏడు మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన తరలించారు కోలారు, శ్రీనివాసపురం, మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న రాయల్పాడు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. క్షతగాత్రులను 108 వాహనాల్లో వివిధ ఆసుపత్రులకు తరలింపు చేసి, మృతదేహాన్ని శ్రీనివాసపురంకు తరలించారు. ప్రమాదము సంబంధించి రాయల్పాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జగన్ నవమాసాలు కూడా

ప్రజాపాలన భరించలేకున్నారా?

టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

రాజంపేట అర్బన్ మార్చి 12 ప్రభాతవార్త

అవినీతి పునాదులపై పుట్టిన వైసీపీ నవ మాసాల కూటమి ప్రభుత్వ ప్రజాపాలనను భరించలేకపోతుందని, అధికారం పోయి కోల్పోయి యువతను తప్పుదోవ పట్టించేందుకే మరలా పోరు సాగిస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు ధ్వజమెత్తారు. అవినీతి పార్టీ పుట్టిన రొజు కు పోరు ఎందుకని ఎద్దేవా చేశారు. తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత కు న్యాయం చేస్తున్నది కూటమి ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. యువతకు చంద్రబాబు పైనే నమ్మకం అని పేర్కొన్నారు.అందుకే ప్రతి పక్షంలో ఉన్నపుడు, అధికారంలో ఉన్నపుడు పట్టభద్రులు మమల్ని గెలిపించారని గుర్తు చేశారు. యువతను అడ్డం పెట్టుకొని అక్రమాల పార్టీ నాటకాలు ఆడుతోందని ధ్వజమెత్తారు.జగన్నాటకాలు ప్రజలు భరించలేకనే ప్రతిపక్ష హోదా కూడా లేకుండా తీర్పు చెప్పారని విమర్శించారు.వైసిపి ఏ పోరు చేసినా ప్రజా మద్దతు ఉండదన్నారు.రాష్ట్రంలోని నిరుద్యోగుల భవిష్యత్తు కోసం నిత్యం తపించే నాయకుడు చంద్ర బాబు నాయుడు అన్నారు.యువత కి ఆదర్శంగా యువ నేత నారా లోకేష్ నిలిచి పనిచేస్తున్నారన్నారు. ఎవరు యువతకు ఏం చేశారో ఎమ్మెల్సీ ఫలితాలు నిదర్శనమన్నారు.అవినీతి,అక్రమాలు కప్పి పుచ్చుకునేందు కే ఈ పోరునాటకాలు అని మండి పడ్డారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు, నందలూరు మండల అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య,క్లస్టర్ ఇంచార్జ్ లు కొల్లి రెడ్డయ్య నాయుడు,పసుపులేటి ప్రవీణ్ కుమార్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన టమోటా ధరలు కిలో రూ.6

మదనపల్లె, మార్చి 12 ప్రభాతవార్త :

టమోటా ధరలు గత 15రోజులుగా పతన దశలో ఉండడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మార్చినెలలో ధరలు వస్తాయన్న ఆశతో టమోటాలు సాగు చేసిన రైతులు ధరలు రోజు రోజుకు తగ్గుముఖం పడుతుండడం వల్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బుధవారం టమోటా మార్కెట్‌యార్డులో 10కిలోల టమోటా బాక్స్ రూ.60ల నుంచి రూ.80ల వరకు ధరలు పలికాయి. కిలో టమోటా ధర రూ.6లు పలికింది. గిట్టుబాటు ధరలు లేకపోవడంతో టమోటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎకరాకు రూ.1.50లక్షల నుంచి 2లక్షల వరకు ఖర్చు చేసి టమోటాను సాగు చేస్తున్నారు. ధరలు ఆశించిన మేరకు లేకపోవడంతో టమోటాలు పొలాల్లోనే వదిలివేసే పరిస్థితి నెలకొంటోంది. సాధారణంగా మార్చినెల నుంచి జూన్ వరకు టమోటా ధరలు ఉంటాయన్న ఆశ రైతుల్లో నెలకొంటోంది. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ లేకపోవడం వల్లే ధరలు తగ్గాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. టమోటా వ్యాపార లావాదేవీలకు మదనపల్లె మార్కెట్ యార్డు రాష్ట్రంలోనే పేరు పొందింది. ఇక్కడ నుంచి తమిళనాడు, కర్నాటక, ఒడిస్సా, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలతో పాటు ఇతర పట్టణ ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. ప్రభుత్వం స్పందించి టమోటాకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.

ఫీజు పోరు కొనసాగుతుంది

5వ త్రైమాసికం జరుగుతున్న ఫీజు రీయింబర్స్మెంట్ విద్యార్థులకు చెల్లించడంలేదని ఎంపీ వైయస్. అవినాష్ రెడ్డి, వైకాపా కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ మంత్రి ఎస్ బి. అంజాద్ భాష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి , మేయర్ సురేష్ బాబులు రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.7200 కోట్లు ఇప్పటి వరకు నిరుద్యోగ భృతి ఇవ్వాల్సి ఉందన్నారు. వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఇక విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో యువత పోరు(ఫీజు రీయింబర్స్మెంట్) బుధవారం కడప పార్టీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు విద్యార్థులు, తల్లిదండ్రులు, వైసిపి నాయకులు నిరసన చేపట్టారు. అనంతరం అధికారులకు ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మఒడి లేదు, విద్యా దీవెన లేదు, టోఫెల్ లేదు, సీబీఎస్.ఈ లేదు, బైజ్యూస్ కంటెంట్ లేదను విమర్శించారు. పేద విద్యార్థులు జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలు ఆడుతోంది. రూ.7200 ఏడాదికి నిరుద్యోగ భృతి ఖర్చు చేయాలనీ, రూపాయి కూడా బడ్జెట్ లో కేటాయించలేదనీ మండిపడ్డారు. 17 మెడికల్ కాలేజి లు రాష్ట్రానికి తీసుకు వచ్చిన జగన్ మోహన్ రెడ్డి తెచ్చారని, మెడికల్ కాలేజీలు ప్రవేట్ పరం చేయాలని సీఎం చంద్రబాబు చూస్తున్నారనీ ఆరోపించారు. ఫీజు పోరు పై నిరంతరం కొనసాగుతుందనీ చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధా, ఎమ్మెల్సీలు డిసి.గోవింద్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రఘురాం రెడ్డి, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కమలాపురం ఇన్చార్జ్ నరేన్ రామాంజనేయరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవరాజు, జిల్లా విద్యార్థి విభాగమ అధ్యక్షుడు గురు సాయి దత్త, దేవి రెడ్డి ఆదిత్య, గుంటి నాగేంద్ర, శివారెడ్డి, విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు ఇంటిపన్ను మినహాయించాలి

డివిజన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు

మదనపల్లె, మార్చి 12 ప్రభాతవార్త :

ధర్నా చేస్తున్న దృశ్యం

మాజీ సైనికులకు ఇంటిపన్ను మినహాయించాలని మాజీ సైనిక సంఘం డివిజన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం ఇంటిపన్ను మినహాయింపుపై మాజీ సైనికులు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సైనికులకు ఇంటిపన్ను కట్టమని నోటీసులు వచ్చి ఉంటే వారు ఇంటి పన్ను మినహాయింపు అని తీసుకొని మున్సిపల్ కార్యాలయంలో ఇచ్చిన ఎడల వారికి ఇంటి పన్ను నోటీసు క్యాన్సల్స్ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసి రిటైర్డు అయిన వారికి కూడా కొళాయి పన్నులో 20శాతం రాయితీ ఉన్నట్లుగా జీఓ ఉందన్నారు. మున్సిపాలిటి వారు 100శాతం పన్నులు కట్టించుకొంటున్నారని జీఓ వివరాల ప్రకారం 20శాతం మాత్రమే కట్టించుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులు మాజీ సైనికులకు జీఓ ప్రకారం ఇంటిపన్ను మినహాయింపు చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

జ్యోతి క్షేత్ర సమస్య పరిష్కరిస్తాం

బద్వేలు, మార్చి 12, ప్రభాతవార్త

కాశి నాయన మండలంలోని జ్యోతి క్షేత్రాన్ని బుధవారం రాష్ట్ర ఖాది ,గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కేకే చౌదరి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆదేశాల భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని మేరకు తాను కాశి నాయన జ్యోతి క్షేత్రాన్ని న సందర్శించడం జరిగిందన్నారు. ఇటీవల ఫారెస్ట్ అధికారులు కూల్చివేసిన వసతి భవనాలను ఆయన పరిశీలించారు.. జ్యోతి క్షేత్ర సమస్యల గురించి ఆలయ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.. మంత్రి నారా లోకేష్ తో ఫోన్ లైన్ ద్వారా ఆలయ ప్రధాన అర్చకులు ధీరయ్య స్వామితో మాట్లాడించారు. ఆయన తమను క్షమించాలని జరిగిన తప్పును సరిదిద్దడానికి తమ వంతుగా ప్రత్యేకంగా చొరవ తీసుకొని జ్యోతి క్షేత్ర సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మధ్యకాలంలో జ్యోతి క్షేత్రానికి బస్సు నిలిపివేశారనే విషయం తమ దృష్టికి వచ్చిందని వెంటనే బస్సులు యధాతథంగా నిర్వహించేలా ప్రత్యేకంగా ఆదేశాలు ఇస్తానన్నారు.. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చౌదరి మాట్లాడుతూ జ్యోతి క్షేత్ర సమస్యపై మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు విచ్చేశామని ఇక్కడ జరిగిన పరిణామాలను ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో జ్యోతి క్షేత్రాన్ని ఒక్కసారి కూడా సందర్శించి ఆ సమస్య ఏంటి అని తెలుసుకోకుండా ఇదే అదునుగా చూసుకొని తప్పుడు ఆరోపణలు చేయడం వైసిపి నాయకులకు తగదన్నారు. దేవస్థానం పై రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఆయన వెంట పలువురు కూటమి నాయకులు ఉన్నారు.

సింహ వాహనంపై శ్రీనివాసుడు

బద్వేలు అర్బన్, మార్చి12 (ప్రభాతవార్త) :

బద్వేలు మండల పరిధిలోని లక్ష్మిపాళెంలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో బాగంగా బుధవారం నాలుగవ రోజు తెల్లవారుజాము నుంచేవేద పండితులు మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బద్వేలు పట్టణ పరిసర ప్రాంతాలవారు విశేష సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా దేవాదాయ కార్యనిర్వహణాదికారి రామలింగారెడ్డి, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ చాటకొండు సత్యసంజీవ్‌కుమార్, ధర్మకర్తలు భూపాళం రాఘవేంద్ర, కర్ణమడకల బీనా, నల్లి వీరమ్మ,సంపతి వెంకటసుబ్బయ్య, అనగొంది ఓబులేసు, ఒంటె చిన్న పీరయ్య, నాగయ్యగారి సిద్దమ్మ భక్తులకు స్వామివారికి ప్రసాదాలు అందజేశారు. అనంతరం రాత్రి సింహవాహనముపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి అడుగడుగునా మంచినీరు వారుపోసి తమభక్తిని చాటుకున్నారు. ప్రత్యేక ఉభయదాతలుగా కీ.శే. కామసముద్రం అప్పలాచార్యులు, కుమారుడు కీ.శే. వేదాంత చార్యులు కుమారుడు నరసింహాచార్యుల కుమారులు కె.ఎల్ఎన్.ప్రసాద్, కె.ఎస్.వరదరాజ్, కె.నంద కిశోర్, కె. శేషశయనం, కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

ఆటో నగర్ కోర్టు కేసును పరిష్కరించండి

ఏపిఐఐసి ఎండికి ఎమ్మెల్యే వినతి

మదనపల్లె, మార్చి 12 ప్రభాతవార్త :

ఏపిఐఐసి ఎండిని కలిసిన ఎమ్మెల్యే

మదనపల్లె సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆటో నగర్ కోర్టు కేసును పరిష్కరించి అభివృద్ధి దశగా చర్యలు చేపట్టాలని ఏపిఐఐసి ఎండి అభిషేక్ కిషోర్‌ను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా కోరారు. బుధవారం మంగళగిరిలో ఏపిఐఐసి కార్యాలయంలో రైతు రమణయ్యతో కలసి ఎమ్మెల్యే ఎండిని కలిసి ఆటోనగర్ కోర్టు విషయం చర్చించారు. సానుకూలంగా స్పందించిన ఏపిఐఐసి ఎండి కార్యాలయ ఓఎస్‌డిని కోర్టు కేసు విషయంపై పరిశీలించి త్వరలో సమస్యను పరిష్కరించే దిశగా చర్యలుచేపడుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆటోనగర్‌కు సంబంధించిన కేసు గత 15ఏళ్ళుగా దారిసమస్యపై కోర్టులో కేసు ఉన్న విషయం తెలిసిందే. దీంతో ఆటోనగర్ అభివృద్ధి పనులు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. ఏపిఐఐసి ఎండి స్పందించడం పట్ల త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో యుగంధర్, సీతక్క, గురుమూర్తి, ఎన్.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సమావేశాలను పరిశీలన

ముద్దనూరు, మార్చి 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సామూహిక సమావేశాలను డిప్యూటీ విద్యాశాఖ అధికారి మీనాక్షి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను, కొర్రపాడు ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమావేశాన్ని బుధవారం నాడు పరిశీలించినట్లు మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ తెలిపారు. ఉపాధ్యాయులు ఈ సామూహిక సమావేశాలలో విద్యార్థుల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సూచనలు సలహాలు ఇవ్వాలని, బడి బయట పిల్లలను తప్పకుండా పాఠశాలల్లో చేర్చించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

15 మద్యం బాటిళ్లు స్వాధీనం

సుండుపల్లె, మార్చి12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని భైరవగుట్ట సమీపంలోఎస్సై ముత్యాల శ్రీనివాసులు బుదవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆక్రమంగా విక్రయానికి తరలిస్తున్న వ్యక్తి నుండి 15 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు.. మండల కేంద్రానికి సమీపంలోని భైరవగుట్ట ఫారెస్ట్ చెక్ పోస్ట్ దగ్గర ముడుంపాడు గ్రామపంచాయతీ కురవపల్లికు చెందిన శ్రీను అనే వ్యక్తి పోలీసులను చూసి అనుమానంగా కనపడడంతో పోలీస్లు అతనిని తనిఖీ చేయగా 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు.

ఘనంగా వైసిపి పార్టీ ఆవిర్భావ వేడుకలు

చిట్వేలి, మార్చి 12,ప్రభాతవార్త:

కేక్ కట్ చేస్తున్న ఉమామహేశ్వర రెడ్డి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం చిట్వేలిలో ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ శ్రేణులు, యువతతో కలిసి భారీ కేకు కట్ చేశారు. ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని అందించడమే లక్ష్యంగా వైసీపీ పార్టీ ఏర్పాటు అయిందన్నారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు కనకరాజా, నవీన్, శివారెడ్డి, హజరత్, సుబ్రహ్మణ్యంరెడ్డి యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రతి ముస్లిం ఒక్కసారైనా ఉమ్రాకు వెళ్ళండి

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 12, ప్రభాతవార్త :

ఆల్ ఇన్స్పోటెక్ టూర్స్ అండ్ ట్రావెల్స్ వారి ఆఫర్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సినీ నటుడు అలీ, మన ప్రజా సేవా సమితి అధినేత ఆయూబ్ ఖాన్ తెలిపారు. స్థానిక సుందరాచార్యుల వీధిలోని ఎస్.కె.గ్రాండ్ లో హజ్, ఉమ్రా యాత్రలకు వెళ్లే పేద, మధ్య తరగతి ముస్లిం సోదరుల సౌకర్యార్థం సినీ నటుడు అలీ తో అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ గతంలో తాను కూడా నకిలీ ట్రావెల్స్ వారి బారిన పడి మోసపోయానని, మరొకరు అలా కాకూడదని వివరించారు. అల్ ఇన్స్పోటెక్ టూర్స్ అండ్ ట్రావెల్స్ వారు ఉమ్రా కోసం 66,000, 95,000 రూపాయలతో ప్యాకేజీ అందిస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముస్లిం సోదరులకు ఇది చాలా ప్రయోజనకరమని, కావున సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 35,000, 40,000 కు ఉమ్రా అని చెప్పే నకిలీ ట్రావెల్స్ వారి మోజున పడకుండా జాగ్రత్తగా వుండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇన్స్పోటెక్ అధినేత షేక్షావలీ, మోలానా మోహిద్దీన్ సాహెబ్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన క్షేత్రంపై మంత్రి ప్రత్యేక దృష్టి

టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌రెడ్డి

బద్వేలు, మార్చి12 (ప్రభాతవార్త) :

కాశినాయన క్షేత్రంలో ఆశ్రమాలు తొలగింపుపై జరుగుతున్న వివాదానికి మంత్రినారా లోకేష్ తెర తీస్తూ ప్రత్యేక దృష్టిపెట్టి నిర్మాణాల అభివృద్ధికి పాటుపడడం అభినందనీయమని నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌రెడ్డి అన్నారు. కేంద్రప్రభుత్వం దృష్టిలో ఉన్న కాశినాయన క్షేత్రంలో అధికారుల పొరపాటు వలన జరిగిన నష్టాన్ని పూడ్చడం కష్టమని అయినప్పటికీ ఆలయ క్షేత్ర అభివృద్ధికి తన స్వంత ఖర్చులతో నిర్మాణాలు చేపట్టి భక్తుల మనోభావాలు దెబ్బతీయకుండా చూసేందుకు కార్యాచరణ ప్రారంభించడం మంత్రి నారాలోకేష్ గొప్ప తనానికి నిదర్శనమన్నారు. ఏది ఏమైన విపక్షాలు ఈ విషయాన్ని భూతద్దంలో పెట్టి చూసి భక్తుల మనోభావాలను రెచ్చగొట్టేలా చేసే ప్రయత్నాన్ని నారా లోకేష్ తిప్పికొట్టడం గొప్ప విషయన్నారు.

ఆశ్రమాలపై కుట్ర

బద్వేలు, మార్చి 12 ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటినుంచి అధికారులు బలవంతంగా ఆశ్రమాలు కూల్చివేస్తున్నారని సనాతన ధర్మం పేరుతో కపట ప్రేమ చూపుతున్నారని బీసీవైజాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ అన్నారు. బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయాదవ్ బద్వేలులోని బియ్యం వ్యాపారి యాదవ సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ యాదవ్ తండ్రి మరణించడంతో వారి ఇంటికి వచ్చి పరామర్శించిన అనంతరం కాశినాయన క్షేత్రానికి వెళ్లి జరిగిన అక్రమాలపై ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశినాయన ఆశ్రమ కూల్చివేత హైందవ ధర్మాన్ని అణచివేసే కూటమి ప్రభుత్వం కుట్రలో భాగమన్నారు. ఎన్నో ఆరాధన కార్యక్రమాలతో పాటు వేలాదిమంది అనాథలకు ఆశ్రయం కల్పించే ఆశ్రమాన్ని కూల్చివేయడం శోచనీయమన్నారు. ఆశ్రమానికి భక్తులు రాకుండా అడ్డుకునే కుట్ర జరుగుతుందని ఇదంతా ప్రభుత్వం ఆడుతున్న కపటనాటకమన్నారు.

రేషన్ పంపిణీపై తహసీల్దార్ ఆరా

దువ్వూరు, మార్చి 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నీలాపురం గ్రామంలో చౌక దుకాణం ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ పంపిణీపై తహసీల్దార్ అక్బర్ బాషా వినియోగదారులచే ఆరా తీశారు. రెవెన్యూ గ్రామ సభల్లో భాగంగా బుధవారం నీలాపురం గ్రామంలో భూముల సమస్యలపై రైతులచే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీకేటీ భూములు పట్టా జారీ చేసని వారి ఆధీనంలో ఉన్నాయా లేదా అలాగే రెవెన్యూ సదస్సులో వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించారా లేదా అనే విశయాలపై రైతులతో చర్చించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి రేషన్ బియ్యం సక్రమంగా అందుతున్నాయా లేదా తుకాల్లో తేడాలు ఏమన్నా చేస్తున్నారా అని ఆరా తీశారు. వినియోగదారులు రేషన్ పంపిణీ సక్రమంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు విద్యార్థి ఎంపిక

దువ్వూరు, మార్చి 12, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరుకు చెందిన షేక్ ముక్తం సాబ్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విద్యార్థి సీబీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నాడు. సీకే దిన్నె మండలం బయనపల్లెలోని వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో జరిగిన ఖో ఖో(సీనియర్) పోటీలలో గెలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలు ఈ నెల 15, 16వ తేదీలలో ప్రకాశం జిల్లాలో జరిగే పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు.

ఉపాధిలో కూలీల సంఖ్యను పెంచాలి

దువ్వూరు, మార్చి 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 23గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల సంఖ్యను పెంచాలని ఏపీడీ సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయన పంచాయతీల వారీగా కూలీలు ఎంతమంది పనిచేస్తున్నారు ఇంకా పెంచవలసిన అవసరం ఉందని తెలిపారు. కనీసం ప్రతి రోజు 2వేల మంది పనిచేసే విధంగా చూడాలన్నారు. అలాగే ఉపాధి హామీకి సంబంధించిన రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు, రైతులకు సౌకర్యవంతమైన పనులు చేయాలన్నారు. ఈ సమీక్షలో ఈసి ప్రియాంక, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాన సత్రం పునర్నిర్మాణంపై హర్షం

ఖాజీపేట, మార్చి 12, ప్రభాతవార్త:

కాశిరెడ్డినాయన క్షేత్రంలో అటవీ శాఖ అధికారులు కూల్చివేసిన అన్నదాన సత్రంను తన సొంత ఖర్చులతో పునర్నిర్మాణం చేస్తామని మంత్రి నారా లోకేష్ ప్రకటన పట్ల ఖాజీపేట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సోమల త్రివిక్రమ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కాశిరెడ్డి నాయన భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని, అధికారులు చేసిన పొరపాట్లను కూడ సరిదిద్దుతూ బద్వేలు నియోజకవర్గంలోని అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన క్షేత్రంలో అటవీ శాఖ అధికారులు కూల్చివేసిన అన్నదాన సత్రాన్ని తన సొంత నిధులతో పునర్నిర్మిస్తామని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించడం ఆయన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుందని అన్నారు. టైగర్ జోన్ నిబంధనల కారణాలతో పాటు మరే ఇతర కారణాలతో ఆయిన అన్నదాన సత్రాన్ని కూల్చివేయకుండా ఉండాల్సి ఉందని ఆయన అభిప్రాయ పడటం చూస్తే హిందూ భక్తుల మనోభావాలకు, నమ్మకానికి తెలుగుదేశం పార్టీ ఇచ్చే గౌరవం ఏ పాటిదో ఇట్లే తెలిసిపోతుందన్నారు. నిజనిజాలు తెలుసుకోకుండా సోషియల్ మీడియాలో ప్రభుత్వంపై అదే పనిగా ట్రోల్ చేయడం తగదని హితవు పలికారు.

యువత పోరుకు తరలివెళ్లిన దుగ్గిరెడ్డి

ఖాజీపేట, మార్చి 12, ప్రభాతవార్త:

మండలం నుండి, వైయస్ఆర్సీ తలపెట్టిన యువత పోరు కార్యక్రమానికి ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి తన అనుచరగణంతో తరలి వెళ్లారు. ఈ సంధర్భంగా ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి 'వార్త' తో ముచ్చటిస్తూ జగన్‌మోహన్ రెడ్డి అనేక కష్ట నష్టాలు ఒడిదుడుకులు ఎదుర్కొంటూ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు పరచి సంతోషకరమైన పాలనను అందించారని, కానీ అబద్ధపు వాగ్ధానాలతో అధికారాన్ని చేజిక్కించుకున్న కూటమి ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థులు యువతను నిలుపుగా మోసగించి వారి జీవితాలతో చెలగాటమాడుకుంటున్నందు వలన యువతకు అండగా ప్రభుత్వ తీరును నిరసిస్తూ యువత పోరు కార్యక్రమాన్ని ఏర్పాటుచేశామని స్వచ్ఛందంగా వేలాది మంది యువకులు, యువత ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులవుతున్నారని తెలిపారు. యువత పోరు కార్యక్రమానికి ఆంజనేయ కొట్టాలు సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి, ఖాజీపేట ఎంపీటీసీ జంగిటి శివప్రసాద్, వైకాపా నాయకులు కొత్తపేట గోపాల్ రెడ్డి, ఖాజీపేట పంచాయతీ వార్డు మెంబర్‌లు గుజ్జల మురళీ, గంగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సుంకేసుల మాజీడీలర్ పెద్ది సుబ్బారెడ్డి, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరళివెళ్లారు.

ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మితే చర్యలు

ఖాజీపేట, మార్చి 12, ప్రభాతవార్త:

మందుల షాప్ వాళ్లు గుర్తింపు పొందిన వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు అమ్మరాదనీ అలా అమ్మిన ఎడల కఠిన చర్యలు తప్పవని ఖాజీపేట సీఐ మోహన్ మందుల షాపు యజమానులను హెచ్చరించారు. బుధవారం ఖాజీపేట సీఐ మోహన్ ఉన్నతాధికారుల సూచనల మేరకు మెడికల్ షాపుల వారితో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది షాపింగ్ కాంప్లెక్స్‌లల్లో ఇరుకు గదుల్లోనూ క్లినిక్‌లను ప్రారంభిస్తున్నారని అర్హత లేని కొంతమంది నకిలీ వైద్యుల వలన అందరికి చెడు పేరు వస్తుందని ముఖ్యంగా మందుల షాపు యజమానులు ఎవ్వరూ కూడ అలాంటి సర్టిఫై లేని డాక్టర్‌ల ప్రిస్క్రిప్షన్లకు మరియు ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా వచ్చే వారికి మందులు ఇవ్వరాదని సూచించారు. సమావేశంలో మందుల షాపు యజమానులు కోట నాగిరెడ్డి, అబ్దుల్, సుబ్బరాయుడు, వెంకటసుబ్బారెడ్డి, నరసింహా, గంగాధర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తరలింపు తగదు

సిద్దవటం, మార్చి 12, ప్రభాతవార్త:

మోడల్ స్కూలు పేరుతో విద్యార్థులను తరలింపు తగదని రాజంపేట నియోజకవర్గం తెదేపా నాయకులు రాజానాయుడు తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం ఎంఆర్‌సీ కార్యాలయంలో కమ్మపాలెం గ్రామ ప్రాథమిక పాఠశాల మోడల్ స్కూలు పేరుతో 3, 4, 5 తరగతుల విద్యార్థులను జంగాలపల్లె ప్రాథమిక పాఠశాలకు బదలాయింపు తగదని మండల విద్యాశాఖాధికారి సుజాత దృష్టికి బుధవారం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన తెదేపా రాజంపేట నియోజకవర్గ యువనేత రాజా నాయుడు మాట్లాడుతూ మోడల్ స్కూలు పేరుతో విద్యార్థులను తరలింపు తగదని కమ్మ పాలెం ప్రాథమిక పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయన్నారు. మండల విద్యాశాఖాధికారి సుజాత మాట్లాడుతూ ఉన్నతాధికారులకు సమాచారం తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప నాయుడు, నాగభూషణం నాయుడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెండ్లిమర్రి, మార్చి 12, ప్రభాతవార్త:

మండలంలోని చీమలపెంట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నందిమండలం నుంచి గంగిరెడ్డి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కూటమి పాలన

చిట్వేలి, మార్చి 12, ప్రభాతవార్త:

ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరిచే దిశగా కూటమిపాలన సాగుతూ ఉందని కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దేవమాచుపల్లి గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. తాను మాట్లాడుతూ గత పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని దుయ్యబట్టారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసిందని అన్నారు. గ్రామ ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఆకేపాటి వెంకటరెడ్డి,లారీ సుబ్బరాయుడు,గుత్తి నరసింహ,మాదాసు నరసింహ,ఆకేపాటి రాజా,మహేశ్వర్ రెడ్డి, అధికారులు,స్థానిక గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

3,4,5తగతుల విలీనాన్ని నిలిపివేయాలి

బద్వేలు, మార్చి 12 ,ప్రభాతవార్త

3,4,5తగతుల విలీనాన్ని నిలిపివేయాలనీ కోరుతూ బద్వేలు మండల ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం జడ్పీహెచ్ఎస్ చిన్నకేశంపల్లె స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులందరూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఫౌండేషనల్ స్కూల్ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు, ప్రభుత్వం పూర్తిగా పునరాలోచన చేయాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలను ప్రాథమిక పాఠశాలగా కొనసాగిస్తూ ,ప్రస్తుత 1నుండిన 5 తరగతుల విధానాన్ని కొనసాగించాలని నినాదాలు చేశారు. రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయ సంఘాలతో జరిగిన చర్చలకు పూర్తి భిన్నంగా ఈ కార్యక్రమం జరుగుతోందని అనుమానం వ్యక్తం చేయడం జరిగింది. ఈ విషయం పట్ల ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.

మాలలకు అన్యాయం చేసే వర్గీకరణను రద్దు చేయాలి

పీలేరు మార్చి12 ప్రభాతవార్త :

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మాలలకు అన్యాయం చేసే రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ వర్గీకరణ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ తుమ్మల ధరణ్ కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ఎన్.డి.ఏ. మంత్రి మండలిని డిమాండ్ చేశారు నేడు పీలేరులో అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన మాలమహానాడు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు రాష్ట్రంలో మెజార్టీ జనాభా 20 శాతం పైగా జనాభా కలిగిన మాలలకు కేవలం 7.5 రిజర్వేషన్ కేటాయించి విద్యా ఉద్యోగ రంగాలలో అడ్డుకోవడానికి ఈ నివేదిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది అన్నారు నాలుగు శాతం లేని మాదిగలకు ఈ నివేదికలో 6.5 శాతం రిజర్వేషన్ అవకాశాలు కల్పిస్తూ పెద్దపేట వేశారని ఆరోపించారు. మూడు శాతం ఉన్న రెల్లి సామాజిక వర్గమునకు ఒక శాతం మాత్రమే నివేదికలో కేటాయించి వారికి అన్యాయం చేశారన్నారు మొత్తంగా ఎస్సీలు వర్గీకరణతో రాష్ట్రంలో దళితుల సామాజిక అభివృద్ధిని అడ్డుకునేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు ఈ అంశంపై రాష్ట్ర హైకోర్టులో వర్గీకరణకు వ్యతిరేకంగా పలు రిట్‌రిప్యుటేషన్లు పెండింగ్ లో ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఎస్సీ వర్గీకణ నిజంగా విరుద్ధమని హెచ్చరించారు కార్యక్రమంలో కొప్పుల వినయ్ కుమార్, వై. కార్తీక్, నీలా మనోజ్ కుమార్, టి.ప్రభు దేవా, దుబ్బా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలి

పులివెందుల రూరల్, మార్చి 12, ప్రభాతవార్త :

విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎస్ఎంఎస్ కంపెనీ సీవీవో ఖలీల్ సౌదాగర్ అన్నారు. మబ్బుచింతలపల్లె ఎంపీపీ స్కూల్ లో యురేనియం ప్రాజెక్ట్ లోని SMS కంపెనీ తరపున బుధవారం కుర్చీలు, పుస్తకాలు, అట్టలు, పెన్సిల్ బాక్స్ లు, కంపాస్ బాక్స్ లు , స్కేల్ లు , మ్యాపులు , సైన్స్ చార్ట్ లు మొదలగు వాటిని స్కూల్ హెడ్ మాస్టర్ రామాంజులరెడ్డి, టీచర్ చంద్ర శేఖర్ రెడ్డి వారి సమక్షంలో అందించారు. దీంతో హెడ్ మాస్టర్ కంపెనీ సీవీవో ఖలీల్ సౌదాగర్ కు, డీజీఎం సురేష్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా సీవీవో ఖలీల్ సౌదాగర్ మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు క్రమం తప్పకుండా బడికి రావాలని, శ్రద్ధగా చదువుకుని మంచి విద్యార్థులుగా ఎదగాలని, గవర్నమెంటు స్కూల్ పిల్లలు ప్రైవేట్ స్కూల్ పిల్లలకు ధీటుగా రాణించాలని హితబోధ చేశారు. ఎస్ఎంఎస్ కంపెనీ ఈ స్కూల్ లోని బడి పిల్లలకు చదువు చెప్పడానికి ప్రత్యేకంగా సుజాత నియమించారు.

కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షుడిగా దుబ్బ శ్రీకాంత్

పీలేరు మార్చి 12 ప్రభాతవార్త:

గతంలో కాంగ్రెస్ పార్టీ నేను చేసిన సేవలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి మరొకసారి పీలేరు మండల అధ్యక్షుడుగా దుబ్బా శ్రీకాంత్ నియమించడం జరిగింది అందుకు ఆమెకి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను .గతంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శిగా, ఎన్ ఎస్ యు ఐ జాతీయ ప్రతినిధిగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా గతంలో నేను పని చేయడం జరిగింది నా పని తీరును గుర్తించిన వైయస్ షర్మిల రెడి నన్ను నియమించడం నాకు ఎంతో సంతోషకరమని భావిస్తున్నాను అందుకుగాను నేను కాంగ్రెస్ పార్టీ బతికున్నంత కాలం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను దీనికి సహకరించిన పీలేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాలిరెడ్డిసోమశేఖర్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ కమిటీకి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

తాగునీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తాం

వేంపల్లి, మార్చి 12, ప్రభాతవార్త :

వేంపల్లి పంచాయతీ పరిధిలో తాగునీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తామని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లి లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైకాపా పాలనలో పాపాఘ్ని నది నుంచి ఎక్కడ పడితే అక్కడ ఇసుక తవ్వకాలు జరిపారన్నారు. దీంతో నీటి శాతం తగ్గి భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో నీటి ఎద్దడి తలెత్తినట్లు వెల్లడించారు. అలాగే అన్యాక్రాంతమైన కొన్ని నీటి బోర్లను పునరుద్ధరించి, త్వరలోనే సమస్య పరిష్కారానికి సుగమం చేస్తామన్నారు. సాంకేతిక కారణాలతో సస్పెండ్ అయిన పంచాయతీ ఈవో స్థానంలో ఇంచార్జి ఈవోను నియామకం చేసి, పారిశుధ్యం ఇతరత్రా సమస్యలపై కూడా దృష్టి సారిస్తామన్నారు. అంతేకాకుండా పంచాయతీ అభివృద్ధి కోసం టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. వేంపల్లె పంచాయతీని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రామము నిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్ నేతలు మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షబ్బీర్, మాజి గ్రంథాలయ చైర్మన్ బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వలి, అల్లాబకష్, బాలకృష్ణారెడ్డి, జబీబుల్లా, వేమకుమార్, మహమ్మద్, డక్కారమేష్, యాసీన్ నాగభూషణం, శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లె వారపుసంత వేలం పాట ఈనెల 19న

నిమ్మనపల్లె, మార్చి 12 ప్రభాతవార్త :

అన్నమయ్యజిల్లా నిమ్మనపల్లె మండలంలోనినిమ్మనపల్లె గ్రామ పంచాయితీలో సోమవారం జరిగే వారపుసంతను, దినసరి గేటును, గ్రామ పంచాయితీ ఆధీనంలోని రూములను 2025-2026 సంవత్సరానికి చెందిన వేలంపాటకు ఈనెల 19న బుధవారం నిమ్మనపల్లె వారపుసంత ఆవరణంలో ఉదయం 11గంటలకు వేలం వేయనున్నట్లు మండల ఈఓఆర్‌డి చలపతిరావు, గ్రామ కార్యదర్శి వెంకటరమణారెడ్డి, సర్పంచ్ పాపులమ్మ మల్లప్ప బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు వేలం పాటల్లో పాల్గొనవచ్చునన్నారు. వివరాలకు ఫోన్‌నెంబర్ 7013954635లకు సంప్రదించాలన్నారు.

వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యర్రగుంట్ల మార్చి 12 ప్రభాత వార్త

వైయస్సార్సీపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే డాక్టరు మూలె సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. మహానేత డాక్టరు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలన్నదే వైఎస్ఆర్సిపి లక్ష్యం అని అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసం తపించే నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్

జాబ్ మేళాకు విశేష స్పందన

రైల్వే కోడూరు మార్చి 12 ప్రభాత వార్త..

బుధవారం మండల అభివృద్ధి కార్యాలయ సమూహ ప్రాంతం నందు రైల్వే కోడూరు టిడిపి యువ నాయకులు పంతగాని నరసింహా ప్రసాద్ చేపట్టిన జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన నిరుద్యోగులు ఈ కార్యక్రమానికి విచ్చేసి తమతమ దరఖాస్తులను సంబంధిత కంపెనీల ప్రతినిధులకు ఇచ్చి దాదాపు 700 మందికి పైగా నిరుద్యోగులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిసింది. ఈ సందర్భంగా పంతగాని నరసింహా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగులు కోసం ప్రైవేట్ కంపెనీలను ఏర్పాటు చేసి నిరుద్యోగులను ఉద్యోగస్తులుగా చేయాలనే తపన కలిగి ఈ కంపెనీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం నిరుద్యోగుల కోసం పలు రకాల పథకాలను, ప్రైవేటు కంపెనీల ప్రావీణ్యతల బట్టి ఉద్యోగులుగా చేర్చాలనే తపనతో ప్రభుత్వం పనిచేస్తున్నదని పంతగాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ నాగార్జున రావు, కంపెనీ నేతలు జ్ఞాన శేఖర్ రెడ్డి, పోతురాజు నవీన్ నార్జాల హేమరాజు, సూర్య ప్రకాష్ నాయుడు,కస్తూరి దినేష్ నాయుడు,శివ తో పాటు నియోజకవర్గానికి చెందిన టిడిపి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహిళను మోసగించిన నలుగురు కిలాడీలు

5లక్షల విలువచేసే బంగారు నగలు అపహరన

రాజంపేట అర్బన్ మార్చి 12 ప్రభాతవార్త

పోలీస్ స్టేషన్ వద్ద బాధిత మహిళ సరస్వతి

నలుగురు కిలాడి మహిళలు ఓ మహిళను ఆర్టిసి బస్సులో మోసగించి ఐదు లక్షలు విలువచేసే బంగారు నగలు అపహరించిన సంఘటన నందలూరు రాజంపేట మార్గంలో జరిగింది. వివరాల్లోకి వెళితే నందలూరు మండలం బలిజిపల్లికి చెందిన సరస్వతి అనే మహిళ నందలూరు బస్టాండ్ లో తిరుపతి పోయేదానికి వేచి ఉంది. బస్టాండ్ లో సరస్వతి నగలను ఓ బ్యాగులో భద్రపరిచింది. అక్కడే కాపు కాసిన కీలాడీలు ఆమెను అనుసరించారు. జమ్మలమడుగు నుంచి తిరుపతి వెళుతున్న ఆర్టీసీ బస్సులో సరస్వతి ఎక్కింది. ఆమె వెంటే నలుగురు కిలాడీలు ఎక్కారు. బస్సు బయలుదేరిన కొద్దిసేపటి తర్వాత సరస్వతి మీద పొరపాటున మీద పడినట్టు నటించారు. ఆ సమయంలో సరస్వతికి మత్తు ఇచ్చారు. వెంటనే ఆమె బ్యాగులో ఉన్న బంగారు నగలను అపహరించారు. బోయినపల్లి కు సమీపంలో నలుగురు మహిళలు దిగిపోయారు. బస్సు దిగేముందు బ్యాగు చూస్తే నగలు లేకుండా మాయమయ్యాయి. వెంటనే బాధిత మహిళ లబోదిబోమంది. వెంటనే బస్సు డ్రైవర్ మన్నూరు పోలీస్ స్టేషన్ వద్ద ఆపారు. జరిగిన సంఘట గురించి ఎస్ఐ ఆలీ విచారించారు. పోయిన నగలను ఇస్తేనే ఇంటికి పోతానంటూ మహిళ ఏడుస్తూ కూర్చుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

సుండుపల్లి, మార్చి12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఆవరణములో 14 వ తేది శుక్రవారం మానవత సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మానవత మండల చైర్మెన్ మిన్నమరెడ్డి. గంగిరెడ్డి మండల అధ్యక్షుడు మహబూబ్ భాషలు పేర్కొన్నారు.తిరుపతి అమర్ హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సయ్యద్ మహమ్మద్ నౌషద్, ఎముకలు వైద్య నిపుణులు డాక్టర్ విజయకుమార్, జనరల్ పిజి షియన్ డాక్టర్ ఎం వరుణ్ పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు.ఉదయం 10 గం నుండి మధ్యాహ్నం 2 గం వరకు ఈ వైద్య శిబిరం నిర్వహిస్తారని కావున ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరానికి వచ్చేవారు తమ పాత రికార్డులను తీసుక రావలనన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శ్రీ చంద్రశేఖర్ స్వామివారికి ధ్వజారోహనం

రామసముద్రం మార్చ్12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వెలసిన శ్రీ పార్వతి సమేత శ్రీ చంద్రశేఖర్ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.రెండవరోజు ధ్వాజారోహనం,స్వామి వారికి అభిషేకాలు రుద్రాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బాలస్వామి, రవి స్వామి మాట్లాడుతూ ఈ చంద్రశేఖర స్వామి ఆలయం ఎంతో పవిత్రత ఆలయంఅని అర్చకులు తెలిపారు. ఈ శివలింగాన్ని దర్శించుకున్న వాళ్లు వెయ్యి శివాలయాలు తిరిగినంత భోగభాగ్యాలు దక్కుతాయని తెలిపారు.ధ్వజ స్థంభం పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

లారీ బోల్తా

పులివెందుల రూరల్, మార్చి 12, ప్రభాతవార్త :

పులివెందుల మండలంలోని నల్లగొండువారి పల్లె గ్రామ పొలాల్లో అరటికాయల లోడుతో పులివెందులకు వస్తున్న లారీ బోల్తా పడింది. ఘాట్ దగ్గర అదుపుతప్పి అరటికాయల లారీ బోల్తా పడినట్లు చెప్పారు. లారీలో కూలీలు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

నీతి నిజాయితీ గల నాయకులనే ఆదరిస్తారు

ప్రొద్దుటూరు, మార్చి 12, ప్రభాతవార్త

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి నీతి నిజాయితీ గల నాయకులనే ఆదరిస్తారని అసాంఘిక కార్యకలాపాలు చేసే వారు వరదతో కొనసాగలేరని టిడిపి నాయకులు పగిడాల దస్తగిరి, రిటైర్డ్ ఎస్సై శివశంకర్ తెలిపారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బిసి లోన్ల విషయంలో టిడిపి కార్యకర్తలకే అందించారని విమర్శిస్తే ఎమ్మెల్యే అన్ని అర్హతలు వున్న వారికే అందించాలని ఎమ్మెల్యే స్వయంగా బ్యాంక్ అధికారులకు తెలిపారని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి హౌసింగ్ విషయంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు 700 కోట్ల రూపాయల అవినీతి చేసినట్లు అసెంబ్లీలో ప్రస్తావిస్తే నిజాయితీ వుంటే ఉలికిపాటు ఎందుకని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు పేదవాడని చెబుతారని, కానీ ఆయన చాలా ధనవంతుడని ప్రజలే పేర్కొంటున్నారని వివరించారు. పదవీచిత్యుడైన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఏవేవో మాట్లాడుతున్నారని తెలిపారు. మాజీ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గతంలో ఎందరో దేవుళ్లపై ప్రమాణాలు చేశారని, కానీ కాణిపాకంలో తడి బట్టలతో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. 11 సంవత్సరాలు అన్నదానం చేస్తానని మాట తప్పిన వ్యక్తికి సూపర్ సిక్స్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఇటీవల పలువురు కౌన్సిలర్లు తిరిగి వైసీపీ లో చేరారని, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆదరించరని, కేవలం నిజాయితీ కలిగిన వారే టిడిపి లో కొనసాగుతారని వివరించారు. టిడిపి క్రమశిక్షణ కలిగిన పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాచన శ్రీనివాసులరెడ్డి, తలారి రమేష్, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలి

మాట్లాడుతున్న సీపీఐ నాయకులు సిద్దిగాళ్ల శ్రీనివాసులు

లక్కిరెడ్డిపల్లి : మార్చి 12 ప్రభాతవార్త

దిన్నెపాడు గ్రామ పరిధిలోని డి.వడ్డేపల్లిలోని అర్హులైన పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్రలు అన్నారు. బుధవారం స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ప్రజల జీవితాలు మారడం లేదని ఇందుకు నిదర్శనం అనేక దపాలుగా నివాస స్థలాలు కావాలని అర్జీలు పెట్టుకున్నప్పటికీ ఏ ఒక్క అధికారి గానీ ప్రజా ప్రతినిధులు గాని స్పందించలేదని ప్రజల ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. గత ప్రభుత్వంలో దాదాపు 32 లక్షల మందికి నివాస స్థలాలు ఇచ్చామని గొప్పలు చెప్పారు తప్ప ఇలాంటి నిజమైన పేదలకు నివాస స్థలాలు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి అర్హులైన పేదలందరికీ గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు అలాగే నివాసాలు నిర్మించుకునేందుకు ప్రతి లబ్ధిదారునికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు ప్రమీల స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీఎంబర్స్మెంట్ పై యువత ర్యాలీ

తొండూరు మార్చి 12 (ప్రభాతవార్త):

వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైయస్ఆర్ కడప జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "యువత పోరు(ఫీజు రీయింబర్స్మెంట్)" కడప పార్టీ కార్యాలయం నుంచి విద్యార్థులు, మరియు వారి తల్లిదండ్రులు, వైయస్ఆర్ సీపీ నాయకులు వేలాదిగా తరలి వెళ్లి కలెక్టర్ ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ డి వి శశికాంత్ రెడ్డి,మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా నాయకులు, జిల్లా స్టూడెంట్ యూనియన్, పార్టీ అనుబంధీ బాగా అధ్యక్షులు ఉపాధ్యక్షులు మహిళలు ప్రజాప్రతినిధులు నాయకులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అవసరమైన ప్రాంతాల్లో వీధి దీపాలు

పులివెందుల రూరల్, మార్చి 12, ప్రభాతవార్త :

అవసరమైన ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని మున్సిపల్ కమీషనర్ డి రాముడు తెలిపారు. బుధవారం ఇస్లాంపురంలోని వీధులలో సిబ్బందితో కలిసి ఆయన పర్యటించారు. నీటి సరఫరా గురించి అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డీఈ, ఏఈ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వేలం పాటలో రూ.21.93లక్షలు ఆదాయం

కలికిరి, మార్చి 12, ప్రభాతవార్త:

కలికిరి మేజర్ పంచాయతీలో బుధవారం స్థానిక సర్పంచ్ ఎల్లయ్య అధ్యక్షతన మదనపల్లె డివిజన్ డీఎల్పీవో నాగరాజు పర్యవేక్షణలో జరిగిన పంచాయతీ వేలం పాటలలో కలికిరి పంచాయతీకి రూ.21.93లక్షలు ఆదాయం వచ్చినట్లు కలికిరి మేజర్ పంచాయతీ ఈవో అశోక్ తెలిపారు. వేలం పాటలో కలికిరి వారపు సంతకు రూ.16లక్షలు, దినసరి కూరగాయల మార్కెట్ వేలం పాటకు రూ.3లక్షలు, బస్టాండ్ గేట్ వేలం పాటలో రూ. 2.30లక్షలు, జంతువధశాల వేలం పాటలో రూ.90వేలు ఆదాయం రావడం జరిగిందన్నారు. మొత్తంగా రూ.21.93లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. ఈ వేలం పాటలో మహ్మద్ రియాజుద్దీన్, తెదేపా యువ నాయకులు రెడ్డివారి యోగేశ్వర్రెడ్డి, పంచాయతీ సిబ్బంది, వేలం పాట దారులు పాల్గొన్నారు.

బాల్య వివాహానికి కలికిరి పోలీసుల బ్రేక్

కలికిరి, మార్చి 12, ప్రభాతవార్త:

మండలంలో బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందడంతో కలికిరి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటిన వెళ్లి జరగకుండా చర్యలు తీసుకున్నారు. కలికిరి మేజర్ పంచాయతీ జూనియర్ కళాశాల సమీపంలో ఓ యువకుడికి, పీలేరు నుంచి మైనర్ బాలికతో వివాహం జరిగేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ సమాచారం ఉన్నతాధికారులకు అందడంతో వివాహాన్ని నిలపాలని కలికిరి పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఏఎస్సై మధుసూదనాచారి సిబ్బందితో వెళ్లి బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. బుధవారం ఉదయం సమాచారం ఐసీడీఎస్ అధికారులకు అందడంతో ఐసీడీఎస్ సూపర్ వైజర్ అరుంధీ, అంగన్వాడీ కార్యకర్త వనజకుమారి మహిళా పోలీస్ శ్వేతలు కలికిరి పీఎస్కు చేరుకొని బాల్య వివాహంపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో వారు వివాహం చేసుకుంటున్న యువకుడిని, వారి తల్లిదండ్రులకు బాల్య వివాహం నేరమని తెలిపారు. దీంతో ఎట్టకేలకు మైనర్ బాలిక వివాహానికి బ్రేక్ పడింది. ఈ కార్యక్రమంలో కలికిరి హెడ్ కానిస్టేబుల్ రఫీ, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ మునిరత్నం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

సిద్దవటం, మార్చి 12, ప్రభాతవార్త:

మాచుపల్లి-కడప రహదారి బండి కనుమపై లింగంపల్లి గ్రామం నుంచి కడప వైపు లారీలో జేసీబీ యంత్రం తీసుకెళ్తుండగా విద్యుత్తు వైర్లు తెగి రోడ్డుకు అడ్డంగా పడడంతో పెను ప్రమాదం తప్పింది. మండలంలోని మాచుపల్లి కడప రహదారి బండి, కనుమపై బుధవారం లింగంపల్లి గ్రామం నుంచి లారీలో జేసీబీ యంత్రం తీసుకెళ్తూ ఉండగా విద్యుత్తు వైర్లకు తగిలి విద్యుత్తు స్తంభం ఒరిగిపోయి రహదారిపై విద్యుత్తు వైర్లు పడడంతో ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. కాసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగి ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తాయి. ఈ విషయమై ఎలక్ట్రిసిటీ జయచంద్రను వివరణ కోరగా లింగంపల్లి గ్రామం నుంచి లారీలో జేసీబీ యంత్రం తీసుకెళ్తుండగా విద్యుత్తు వైర్లు తెగిపడ్డాయని ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని జేసీబీ యంత్రం యజమానిపై కేసు నమోదు చేస్తామన్నారు.

సారా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

సిద్దవటం, మార్చి 12, ప్రభాతవార్త:

ఎక్సైజ్ శాఖ పరిధిలోని సిద్దవటం, ఒంటిమిట్ట, అట్లూరు మండలాల్లో సారా విక్రయిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం ప్రొఫెసనల్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో బుధవారం సీఐ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ పరిధిలోని సిద్దవటం, అట్లూరు, ఒంటిమిట్ట గ్రామాల్లో నాటు సారా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కొన్ని పల్లె ప్రాంతాల్లో నిఘా ఉంచామని తెలిపారు.

మండల అధ్యక్షులను పరామర్శించిన రామాంజనేయులు

రామసముద్రం మార్చి 12ప్రభాతవార్త

మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్కుమార్ గౌడ్ కారును గుర్తు తెలియని వ్యక్తులు కాల్చివేసిన విషయం తెలిసిందే. ఈఘటన విషయం తెలుసుకున్న జనసేన మదనపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ రామ రామాంజనేయులు బుధవారం విజయ్గౌడ్ను పరామర్శించారు. దుండగులు కాల్చేసిన కారును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెట్రోల్ పోసి కారును కాల్చేయడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని చెప్పారు. ఏదైనా ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామ రామాంజనేయులు, విజయ్కుమార్గౌడ్, గందోడి ఆంజప్ప పాలబత్తుల మంజు, బిజెపి శ్రీనివాస్, జనసేన సూరీ, జగదీష్, జయరాజ్, మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్, సురేష్, రమేష్, తోహిద్, జావేద్, మహ్మద్, సోను, తదితరులు పాల్గొన్నారు.

అంగళ్లు పంచాయతీలో వేలం పాటలు

కురబలకోట మార్చి 12 ప్రభాతవార్త

అంగళ్ళు గ్రామపంచాయతీలో డియల్పిఓ నాగరాజ, మండల అభివృద్ధి అధికారి సి.గంగయ్య మరియు మండల విస్తర్ణాధికారి అశ్విని అంగళ్ళు గ్రామపంచాయతీ కార్గాయదర్శి టి.ఉదయ్ కుమార్ అధ్వర్యంలో అంగళ్లు గ్రామ సర్పంచ్ పొరెడ్డి విశ్వనాథ్రెడ్డి అద్యక్షతన బుధవారం టమాట మార్కెట్కు గొర్రెల సంతకు వారపు సంతకు వేలంపాటలు పోటాపోటీగా జరిగాయి. అంగళ్ళు గొర్రెల సంత రూ. 52,10,000/ లక్షలు పి.సత్తార్ ఖాన్ పాడుకున్నారు. అంగళ్ళు టమోటా మార్కెట్ రూ. 45,40,000/ లక్షలు పోరెడ్డి .శ్రీనివాసులురెడ్డి. పాడుకున్నారు. అంగళ్ళు వారపు సొంత రూ.7,70,000/ లక్షలు యు.శ్రీనివాసులు పాడుకున్నారు.

చలో విజయవాడ విజయవంతం చేయండి

కలకడ మార్చి 12 ప్రభాతవార్త:

కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన కలకడలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు పనికి తగిన ఫలితం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ నెల 17వ తేదీన పంచాయతీ కార్మికులంతా కలిసి విజయవాడలో తలపెట్టే ధర్నా కార్యక్రమానికి తరలివచ్చి కార్మికులకున్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలం ఇస్తున్న వైఖరిని నిరసిస్తూ ధర్నా చేయడానికి రాష్ట్రంలోని అందరు పంచాయతీ కార్మికులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు అనంతరం చలో విజయవాడ కార్యక్రమం లో భాగంగా కరపత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి హరిప్రసాద్,అమరావతి, ఎలక్ట్రిషన్ జిలాని భాష, వెంకటరమణ, శ్యామలమ్మ, వెంకటరమణ ,వెంకటేశ్వరమ్మ, రామచంద్ర, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

వాల్మీకిపురం, మార్చి 12 ప్రభాతవార్త:

స్థానిక ఏపీ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ నవమల్లిక ఒక ప్రకటణలో తెలిపారు. మైనార్టీ బాలికల పాఠశాలలో 5, 6, 7, 8 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లలో చేరేందుకు అర్హత గల విద్యార్థినులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థినులు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులన్నారు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ నెల 31 లోపు హెచ్టీటీపీఎస్://ఏపీఆర్ ఏపీసీఎఫ్ఎస్ఎస్ ఇన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 25న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు మరిన్ని వివరాలకు మైనార్టీ గురుకుల పాఠశాలను సంప్రదించాలని కోరారు ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

కడప కార్పొరేషన్ 12 మార్చే ప్రభాతవార్త:

వేసవికాలం ఆరంభంతో ఎండలు మండిపోతున్నాయి. ప్రజలకు వడదెబ్బ నివారణ కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని బీజేవైఎం నాయకులు చాగలమర్రి ఓబులేష్ అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం బిజెపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కడప నగరంలోని కూడళ్లలో చలువ పందిళ్లు వేసి మెడికల్ క్యాంపులు ఏర్పాటుతో పాటు మండుల పంపిణీ చేయాలని కోరారు. వేసవి తాపానికి గురి కాకుండా తగు చర్యలు తీసుకొనేలా పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిందిగా కమీషనర్ను కోరడమైందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగిరెడ్డి, బీజేవైఎం నాయకులు ప్రవీణ్, సురేంద్ర, మోహన్, నివేది రాజ్ పాల్గొన్నారు.

చెత్త నుండి సంపద తయారీ

చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఈవోపీఆర్డీ ఉషారాణి

లక్కిరెడ్డిపల్లి, మార్చి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని మద్దిరేవుల, కాకులవరం, బూడిది గుంటపల్లి గ్రామ పంచాయతీలోని చెత్త నుండి సంపద కేంద్రాలను ఆయా పంచాయతీలలోని, పారిశుద్ధం పనితీరును మండల విస్తరణధికారి ఉషారాణి బుధవారం పరిశీలించారు. మండలంలోని అన్ని పంచాయతీ లలో కంటే మద్దిరేవుల ఎస్ డబ్ల్యూ పి సి కేంద్రం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో మద్దిరేవుల గ్రామపంచాయతీని పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ప్రభుత్వ జిల్లా అధికారులు గుర్తించారని వర్మీ కంపోస్టు ఎరువు ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేపట్టాలని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో వర్మికంపోస్టు తయారుచేసి రైతులకు అమ్మి వాటి ద్వారా వచ్చే డబ్బులను గ్రామపంచాయతీ అవసరాలకు ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీలో 100 శాతం ఇంటి పన్నులు ప్రజల నుండి వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శి రజనీష్రెడ్డికి సూచించారు.

యువత పోరు విజయవంతం

రైల్వే కోడూరు మార్చి 12 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పిలుపు మేరకు నిరుద్యోగులను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తూ జిల్లా హెడ్ క్వార్టర్స్ కలెక్టర్ కార్యాలయాల వద్ద యువత పోరు నిరసన విజయవంతమైనట్లు అన్నమయ్య జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షులు వెలక చర్ల శివ ప్రసాద్రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్కళ్యాణ్లు ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఫెయిల్ అయ్యాయని అందుకే రాష్ట్రంలోని యువత రగిలిపోతున్నదని అన్నారు. వైసీపీ చేపెట్టిన యువత పోరు విజయవంతం అయిందని ఆయన అన్నారు.

16న మాజీ సైనికుల మహా ర్యాలీ

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 12 ప్రభాతవార్త:

జిల్లాకు సంబంధించి మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 16న కడపలో మహా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రొద్దుటూరు డివిజన్ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు నేట్ల బాల వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక, పెన్షన్, వైద్య పరిపాలన, భూ తదితర సమస్యలను కడపలోని జిల్లా పరిషత్ హాల్ నందు జిల్లా పరిపాలన ఫిర్యాదుల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రొద్దుటూరు పాత బస్టాండ్ నుంచి 16వ తేదీ ఉదయం 6.30 గంటల నుంచి బస్సు ఏర్పాటు చేస్తామని సైనికులు, మాజీ సైనికులు, వారి కుటుంబసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. వివరాలకు 7207510393 సంప్రదించాలని కోరారు.

విలీన ప్రక్రియకు వ్యతిరేకంగా నిరసన

మైదుకూరు, మార్చి 12, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ అసంబద్ధ విలీన ప్రక్రియకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కౌన్సిలర్ యాపరాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన డిఎ, ఏపీజిఎల్ఐ, మెడికల్ రీయంబర్స్ మెంటు బిల్లుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని. పిఆర్సి కమిటీ వేసి ప్రకటించాలని, ఎస్ఎంసి తీర్మానం మేరకే విలీన ప్రక్రియ చేపట్టాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ఎస్టియు ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ ఎస్టియు నాయకులు పి. విజయుడు, నరసింహరాజు, సునీల్కుమార్, ఆనందరావు, సురేంద్రనాయక్, సుమలత, మాధవిలత, లక్ష్మీదేవి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల విలీనంపై నిరసన

మైదుకూరు, మార్చి 12, ప్రభాతవార్త:

నంద్యాలంపేట క్లస్టర్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయిణీ ఉపాధ్యాయులు ఎస్టియు మండల శాఖ అధ్యక్షులు రమణయ్య ఆధ్వర్యంలో పాఠశాలల విలీన కార్యక్రమంప

హోలీస్టిక్ హాస్పటల్‌లో
ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ సేవలు

ప్రొద్దుటూరు మార్చి 12 ప్రభాతవార్త

శ్రీ శ్రీ హోలీ స్టిక్ హాస్పటల్ ప్రొద్దుటూరు నందు గుండె సంబంధిత సమస్యలకు, ఎముకల సంబంధిత సమస్యలకు, యాక్సిడెంట్ కేసులకు, తల నరముల సంబంధిత సమస్యలకు, ఎన్.టి.ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఓపి ఉచితంగా చూసి అవసరమైన వారికి సర్జరీలు ఉచితంగా చేయనున్నట్లు యాజమాన్యం తెలిపి. మంగళవారం మొట్ట మొదటిసారిగా కార్డియాలజీ, కార్డియోథొరాసిక్ సర్జరీ, న్యూరో సర్జరీ, న్యూరాలజీ, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, పాలీట్రామా, గైనకాలజీ, పీడియాటిక్స్, క్రిటికల్ కేర్ సంబంధిత సమస్యలన్నిటికీ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఈ ఒక్క హాస్పటల్లో ఇన్ని ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని హాస్పటల్ సీఈఓ శరత్ తెలిపారు. ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర్ వర్మ మాట్లాడుతూ ప్రొద్దుటూరు చుట్టుపక్కల మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యశ్రీ కార్డు లేని వారి కోసం ప్రత్యేకమైన కార్డియాక్ హెల్త్ ప్యాకేజ్ మరియు డయాబెటిక్ హెల్త్ ప్యాకేజ్నీ ప్రారంభించారు. దీనిలో దాదాపు 3700 విలువగల టెస్టులను కేవలం 499 రూపాయలకు డయాబెటిక్ ప్యాకేజీని అందించడం జరిగింది మరియు 4000 రూపాయల విలువ గల కార్డియాక్ హెల్త్ ప్యాకేజీని కేవలం 999 రూపాయలతో ప్రారంభించారు. కావున 40 సంవత్సరములు దాటిన ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఈ ప్యాకేజీల ను సద్వినియోగ పరుచుకుని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని ప్రముఖ జనరల్ మెడిసిన్ డాక్టర్. మరియు అసిస్ట్ జనరల్ మేనేజర్ నరసింహారావు తెలియజేశారు. ఇలాంటి ప్యాకేజీలను మనం ఆరోగ్యంగా ఉన్నా కూడా సంవత్సరంకు ఒక్కసారి అయినా హెల్త్ చెకప్స్ చేయించుకోవడం వలన ముందుగానే ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉండవచ్చును అని అభిప్రాయపడ్డారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

రామసముద్రం, మార్చి12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బుధవారం వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవంను మండల వైసిపి నాయకులు,కార్యకర్తలు అభిమానుల నడుమ పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 15 సంవత్సరాలు అయిందని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలందరికీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, తన తండ్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల కనుగుణంగా సంక్షేమ పరిపాలన సాగించారని,మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని, రాజన్న రాజ్యం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి,ఎంపీపీ కుసుమకుమారి, మండల అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, భాస్కర్ గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ గెవన్న, జిల్లా బీసీ నాయకులు దొడ్డి పల్లె ఆనంద్, ప్రకాష్, దర్శన్ గౌడ్, సుబ్బారెడ్డి, రాధారెడ్డి,రెడ్డి వీరేగౌడ్,కో ఆప్షన్స్ సభ్యులు షంషీర్ అలీ, శ్రీనివాసులు, బాలాజీ,కత్తి వాలెప్ప, ఉదయ్ శంకర్ రెడ్డి,ఉపసర్పంచ్ దొరబాబు , రెడ్డెప్ప,తిమ్మయ్య, నారాయణ, కొమ్ము నారాయణస్వామి, భాస్కర్, శివ, షమీ, ఇమ్రాన్, కదిరప్ప,కృష్ణప్ప సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షల సాధన కోసం పుట్టిన పార్టీ వైసిపి

ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

రాజంపేట అర్బన్ మార్చి 12 ప్రభాతవార్త:

మహానేత వైయస్సార్ ఆశయాలు నెరవేర్చేందుకు, ప్రజలు ఆకాంక్షల సాధన కోసం ఆవిర్భవించిన పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టి అని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం నూనెవారిపల్లి రోడ్డులోని పార్టీ కార్యాలయంలో వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి , రాజంపేట మున్సిపల్ కౌన్సిలర్, అన్నమయ్య జిల్లా వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు సనిశెట్టి నవీన్ కుమార్, రాజంపేట నియోజవర్గ ఇన్చార్జ్ వైఎస్ఆర్సిపి ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, మిరియాల సురేఖ, వడ్డే రమణ, సుబ్బారెడ్డి, భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

కలికిరి, మార్చి 12, ప్రభాతవార్త:

కలికిరి తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) ఆదర్శ్ రాజేంద్రన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను, అధికారుల పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మండలంలోని ఫ్రీహోల్డ్ భూముల రీసర్వేని శనివారం లోపు రెవెన్యూ అధికారులు పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. అదే విధంగా పీజీఆర్ఎస్‌లో రైతుల నుంచి వచ్చిన అర్జీలను, రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను మండల స్థాయి రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు గ్రామాల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని జేసీ సూచించారు. రెవెన్యూ సమస్యలపై తహసీల్దారు కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు మర్యాదపూర్వకంగా పలకరించి వారి సమస్యలు విని రైతుల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే పని చేస్తున్నదనే భరోసా రైతులకు, ప్రజలకు కల్పించాలని జేసీ సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, వీఆర్వోల పనితీరును పరిశీలించి జేసీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మహేశ్వరీభాయ్, డిప్యూటీ తహసీల్దార్ నవీన్, వీఆర్వోలు నరేష్‌కుమార్, గౌరీ, ఆదిలక్ష్మీ, సురేష్‌కుమార్‌రెడ్డి, శిల్పాకుమారి, శ్రీనివాసులు, ప్రసాద్‌రెడ్డి, దశరథ, రెడ్డిరాణి, జూనియర్ అసిస్టెంట్ గిరి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్యల తలెత్తకుండా చూడాలి : ఎంపిడిఓ

పీలేరు ,కలకడ మార్చి 12 ప్రభాతవార్త:

మండలంలో ఎక్కడ గాని త్రాగునీటి సమస్యల తలెత్తకుండా చూసేందుకు చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో అబ్దుల్ రహీం పేర్కొన్నారు.బుధవారం మండలంలోని ముడియం వారి పల్లి పంచాయతీలో త్రాగునీటి పరిష్కారానికి నూతనంగా వేయబడిన బోర్ ను పరిశీలించినట్లు తెలిపారు.ఈ బోర్ నుండి గ్రామానికి పైప్ లైన్ ఏర్పాటు చేసి వీలైనంత తొందరలో త్రాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.పైపులైను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామములో త్రాగునీటి సమస్య పరిష్కరించడానికి వీలవుతుందన్నారు.అలాగే గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించినట్లు తెలిపారు.ఉపాధి పనులను నాణ్యతతో చేయించాలని వీరికి అదనంగా 50 రోజులు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో కల్పించిన విషయం గుర్తుంచుకొని ఉపాధి పనులు చేసుకుని దాని ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఈ వేసవి కాలంలో ఉపాధి పొందాలని సూచించినట్లు తెలిపారు.అనంతరం ముడియం వారి పల్లి సచివాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు సచివాలయం సిబ్బంది సమయాపాలనతో వ్యవహరించి విధులకు హాజరుకావాలని, వారి హాజరు రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ భరత్ సింహా, సచివాలయం సిబ్బంది, రైతులు గ్రామస్తులు, పాల్గొన్నట్లు తెలిపారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీవో అబ్దుల్ రహీం

మల్లయ్యకొండ హుండీ లెక్కింపు

బందోబస్తు మధ్య హుండీ లెక్కిస్తున్న అధికారులు

తంబళ్లపల్లె మార్చి 12 ప్రభాతవార్త :

మల్లయ్య కొండ మహాశివుని ఆలయంలో బుధవారం ఎన్నడు లేని విధంగా పరిష్ట బందోబస్తు మధ్య హుండీ ల ఆదాయం లెక్కింపు జరిగింది.ఉదయం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శశి కుమార్, ఈవో మునిరాజా, ఎస్సై లోకేష్ రెడ్డి, ఇండియన్ బ్యాంక్ క్యాషియర్ దుర్గాప్రసాద్,రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్వామివారి హుండీలు లెక్కింపు కట్టుదిట్టంగా చేపట్టారు. మహాశివరాత్రి పర్వదినాన స్వామివారి అర్చనలు, ఊరేగింపులు, గుడ్డ హుండీతో రూ 5,08,918 లక్షలు ఆదాయం లభించగా రద్దీ కారణంగా మిగతా ప్రధాన హుండీ బుధవారం లెక్కించారు. ప్రధాన హుండీ లెక్కింపు ద్వారా రూ 12,30,310 లక్షలు ఆదాయం లభించింది.ఈయేడాది మహాశివరాత్రి పర్వదిన మొత్తం ఆదాయం రూ 17,39,228 లక్షలు లభించింది. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మల్లయ్య కొండ మల్లయ్య కొండ చరిత్రలో స్వామివారి హుండీలు లెక్కింపు భద్రత మధ్య లెక్కింపు చెయ్యడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఉత్తమరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ,తులసీధర్ నాయుడు, నాగేంద్ర నాయుడు, ఆనంద్, సోమశేఖర్,సుధాకర్ రెడ్డి, ఆదిరెడ్డి,సామి రెడ్డి, పురుషోత్తం, వీరాంజనేయులు, రెడ్డప్ప, సురేంద్ర, చంద్రశేఖర్, రఘుపతి,గురు మూర్తి, శ్రీనివాసులు, దళితవాడ రెడ్డప్ప, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం

జెండావిష్కరణలో పాల్గొన్న నాయకులు

మదనపల్లె, మార్చి 12 ప్రభాతవార్త :

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ గత ఐదేళ్ళ వైకాపా పాలనలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు పూర్తి అవుతున్నా ఇంతవరకు ఏ ఒక్క హామీ పథకాన్ని నెరవేర్చలేదన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైకాపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గెలుపొందితేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, మండల రూరల్ కన్వీనర్, సర్పంచ్ దండు కరుణాకర్ రెడ్డి, ఎస్ఎ.కరీముల్లా, కౌన్సిలర్లు బేబివెల్‌కం చంద్రశేఖర్, ఈశ్వర్‌నాయక్, నాయకులు విఎస్.రెడ్డి, చంద్రమౌళి, జన్నే రాజేంద్ర, నాగరాజరెడ్డి, అనీల్, చిప్పిలి మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో డ్రోన్ టెక్నాలజీ క్లబ్ ప్రారంభం

డ్రోన్ టెక్నాలజీని విద్యార్థులకు వివరిస్తున్న దృశ్యం

కురబలకోట, మార్చి 12 ప్రభాతవార్త :

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం డ్రోన్ టెక్నాలజీ క్లబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ రంగంలో ఆవిష్కరణ, పరిశోధన, మరియు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించే లక్ష్యంతో ఈక్లబ్‌ను విద్యార్థులకు అందుబాటులో ఉండేలా కళాశాలను ప్రారంభించామని తెలిపారు. మానవరహిత, వైమానిక వాహనాలు, పురోగతులను వివిధ పనుల సమయంలో డ్రోన్‌ల అనువర్థనాలను, డ్రోన్ ఆపరేషన్, ఆచరాత్మక శిక్షణను అన్వేసించడానికి విద్యార్థులు, మరియు సాంకేతిక ఔత్సాహికులకు ఈ క్లబ్ ఓ వేధికగా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి జి.చంద్రశేఖర్, రవి, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగదిపతి భాస్కర్, రిజ్వాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో 12 మందికి గాయాలు

వాల్మీకిపురం, మార్చి 12 ప్రభాతవార్త :

చిన్నారులపై శునకం విరుచుకు పడి దాడి చేయడంతో 12 మంది పిల్లలు గాయపడిన సంఘటన బుధవారం సాయంత్రం వాల్మీకిపురంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని తోటవీధి, హసనాఖాన్ వీధి, కోనేటి వీధి తదితర ప్రాంతాల్లో ఓ పిచ్చికుక్క చిన్నపిల్లలపై దాడి చేసింది. ఈ దాడిలో ఈమూడు ప్రాంతాలకు చెందిన 12 మంది చిన్నారులు గాయపడ్డారు. గాయపడిన చిన్నారులను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ కుక్కకాటు మందు అందుబాటులో ఉండడంతో చిన్నారులకు సకాలంలో వైద్యసేవలు అందించడంతో తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు. తోటవీధికి చెందిన షణ్ముఖం (10), హసనాఖాన్ వీధికి చెందిన అయాన్ (7), సరియా (8), అబీబా(3), దీక్షణ (9)లతో పాటు మరో ఏడమందికి గయాలయ్యాయి పిచ్చికుక్క దాడిని తెలుసుకున్న స్థానికులు కుక్కను వెంబడించి చంపేశారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడదాం

బద్వేల్ అర్బన్ మార్చి 12 ప్రభాతవార్త:

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడప జిల్లా కమిటీ మాదక ద్రవ్యాల నివారణకై ముద్రించిన పోస్టర్స్‌ను డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి మాట్లాడుతూ యువత మత్తు,మాధక ద్రవ్యాల వంటి జోలికి వెళ్ళవద్దని వాటికి దూరంగా ఉండాలన్నారు. యువత ఇటువంటి వాటి మోజులో పడి చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్ నివారణకై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ యువజన సంఘానికి నాయకత్వానికి అభినందనలు తెలియజేస్తూ ఇటువంటి మత్తు పదార్థాల వంటివి వాటిని అమ్మిన కఠిన శిక్షలు అమలు చేయబడునని యువత తమ ఉజ్వాల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఆ మాయలో పడవద్దని కోరుతున్నామన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ యువతను డ్రగ్స్ మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాల వైపు నుండి మంచి మార్గం వైపు నడపడం కోసం డివైఎఫ్ఐ యువజన సంఘం అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం పాటు పడదామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.సి ముద్దుకృష్ణ డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్ బాషా, పట్టణ నాయకులు కె. రామకృష్ణ, ప్రసాద్ రెడ్డి, రాజు, మనోహర్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నల్లారి చిత్రపటానికి పాలాభిషేకం

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

పీలేరు, మార్చి 12 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో గత 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతూ కోట్లాది ప్రజలకు సేవలందిస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను గుర్తించి, వారి వేతనాలను పెంచి ఆదుకోవాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో గళమెత్తిన తీరు హర్షణీయమని ఏపీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాసి వెంకటరామయ్య పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పంచాయతీ కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ధనాసి వెంకటరామయ్య మాట్లాడుతూ, "రాష్ట్రవ్యాప్తంగా 27 వేల మంది పంచాయతీ కార్మికులు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేక ఎంతో కష్టపడుతున్నారు. వారి సాధకబాధకాలను దృష్టిలో ఉంచుకుని, అసెంబ్లీలో వారికి మద్దతుగా నిలబడి, ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి మా కృతజ్ఞతలు," అని అన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈవో వై. గురుమోహన్ మాట్లాడుతూ, "దేశ ప్రధాని సైతం పారిశుద్ధ్య కార్మికుల పక్షాన నిలబడ్డారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎన్ఎంయు పీలేరు డిపో గౌరవ అధ్యక్షులు యల్లెల రెడ్డెప్ప రెడ్డి, టిడిపి నాయకులు పోలిశెట్టి సురేంద్ర, రాజంపేట పార్లమెంటు తెలుగు యువత ప్రతినిధి స్పోర్ట్స్ మల్లి, పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షుడు నల్లారి రియాజ్, టిడిపి సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి, పంచాయతీ కార్మిక నాయకులు పులి రెడ్డప్ప, ఓబులేసు, చిట్టెమ్మ, రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో పురుడు పోసుకున్న పార్టీ వైకాపా



పులివెందుల,మార్చి12,ప్రభాత వార్త:

ప్రజాక్షేత్రంలో పురుడు పోసుకున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో తన పరిపాలనతో చెదరని ముద్ర వేశారు అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి పదవ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ క్యాంప్ కార్యాలయంలో వైయస్సార్సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు.

మళ్లీ ఎన్నికలు జరిగినా వైకాపాదే విజయం

రాష్ట్రంలో మళ్ళీ ఎన్నికలు జరిగితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రజల వ్యతిరేకత ఉందని ప్రజలంద రూ బాబు వద్దు మళ్ళీ జగన్ ముద్దు అని అంటున్నారు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి అన్నారు. యువత పోరు కార్యక్రమానికి పులివెందుల నుంచి బయలు దేరుతున్న సమయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి కొద్దిరోజుల్లోనే 18 ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తే 16 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని 2019లో 175 స్థానాల్లో పోటీ చేస్తే 150 స్థానాల్లో విజయాన్ని సాధించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. 2027లో కానీ 28 లో కానీ జెమీలి ఎన్నికలు వచ్చే అవకాశం వుందని ఆ ఎన్నికలలో వైకాపా విజయం సాధిస్తుంది అని విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు గాని సాధారణ ఎన్నికల్లో గాని ఎప్పుడూ జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి సాధించడం ఖాయం అన్నారు.

ఆడపిల్లను రక్షిద్దాం.. ఆడపిల్లను చదివిద్దాం

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పుల్లంపేట, మార్చి 12 ప్రభాతవార్త

మండలం శ్రీశిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అనే నినాదాలతో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఎండిఓ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు మండల సూపర్వైజర్ మనమ్మ ఆధ్వర్యంలో మండలంలోని సూపర్వైజర్లు కార్యకర్తలు ఆయాలు అందరూ ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు, ఆడపిల్ల వివాహం 18 సంవత్సరాల తర్వాతనే చేయాలి అంటూ, చిన్నవయసులోనే వివాహాలు జరపకూడదంటూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జయలక్ష్మి, నిర్మల, ఏఐటీయూసీ నాయకురాలు కేతరాజపల్లె అంగన్వాడి కార్యకర్త సరోజ, వనజ, నాగలత, చెంచులక్ష్మి, రోజా, జయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పసుపు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఒంటిమిట్ట మార్చి 12 ప్రభాతవార్త

కష్టాలలో వున్న పసుపు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలో సాగు చేస్తున్న పసుపు రైతులతో మాట్లాడి పసుపు పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పసుపు పంట పండించిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎకరాకు దాదాపు రు 2 లక్షల ఖర్చు అయింది. దిగుబడి ఎకరాకు దాదాపు 20 క్వింటాళ్ల వచ్చింది. క్వింటాల్ ధర 7 వేల రూపాయలు వుంది. దీనివలన ఎకరాకు రూ 50 వేలు రైతు నష్టపోతున్నాడు. గత సంవత్సరం క్వింటాలుకు రు 15 వేలు వచ్చింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటాలు రు 12 వేలు చొప్పున కొని రైతులను ఆదుకోవాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు తులసిరెడ్డి కోదండరామస్వామి దేవాలయం కళ్యాణ మండపంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. శ్రీరామనవమి సందర్భంగా జరిగే కళ్యాణ ఉత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని టిటిడి చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం దేవాలయంలో శ్రీ సీతా రామ లక్ష్మణులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మనోహర్‌బాబు, కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సురేంద్ర, శ్రీనివాసులు, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, అయిచర్ రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వికలాంగులను ప్రభుత్వం ఆదుకోవాలి

బద్వేల్ అర్బన్, మార్చి 12, ప్రభాతవార్త

అర్హులైన వికలాంగులకు ఇంటి స్థలం, మూడు ఎకరాల సాగుభూమి ఆదుకోవాలని వికలాంగుల ఇండ్ల స్థలాల సాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులు రమణ ,షేక్ కదిరుల్లలు డిమాండ్ చేశారు. బుధవారం బద్వేల్ ఆర్డీవో కార్యాలయం ముందు ఇంటి స్థలాలు సాగు భూములు ఇవ్వాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నుండి ఇప్పటివరకు మాకు ఇంటి స్థలాలు సాగు భూములు కేటాయించండి అని కార్యాలను చుట్టూ అధికారాల చుట్టూ ప్రదర్శనలు చేసిన మా గోడును పట్టించుకోకపోవడం శోచనీ